జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 13-10-2025 పేజీలు : 8



## రాజన్న ఆలయం బంద్ అవాస్తవం

- స్వామివారికి యధావిధిగా నిత్య పూజలు
- భీమన్న ఆలయంలో భక్తులకు దర్శన సౌకర్యాలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి):
వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా గెస్ట్ హౌస్ లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూదక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో అభివృద్ధి విస్తరణపనులు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు.వేములవాడ రాజన్న అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, 150 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

మిగతా 6లో...



## మందకొడిగా మద్యం టెండర్లు..

### మద్యం టెండర్లపై అస్తకి చూపని వ్యాపారులు


**సిరిసిల్ల, అక్టోబర్ 12 :**
మద్యం దుకాణాలను దక్కించుకోవడానికి రెండేళ్ల క్రితం చూపిన ఆసక్తి ప్రస్తుత టెండర్ల ప్రక్రియలో కనిపించడం లేదు. దరఖాస్తు ఫీజు పెరిగిన నేపథ్యంలో టెండరు వేసి నష్టపోతామనే భయంలో వ్యాపారులు ఉన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మద్యం వ్యాపారులకు కలిసొచ్చే ఎన్నికలు లేకపోవడంతో టెండర్లు అరకొరగానే వస్తున్నాయి. దీంతో రండి బాబూ.. రండి.. మద్యం దుకాణాలకు టెండర్లు వేయండి.. అనే పద్ధతిలో ఎక్సైజ్ అధికారులే ప్రచారం మొదలుపెట్టారు. మద్యం వ్యాపారులను ఫోన్లలో పలకరిస్తూ ఆహ్వానాలు పలుకుతున్నారు. గతంలో మద్యం దుకాణాలకు టెండర్లు వేసిన వారికి దాదాపు 16వేల మెసేజ్‌లు వెళ్లాయి. దీంతోపాటు కరపత్రాలు, బ్యానర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం స్థానిక ఎన్నికలు వాయిదా పడడంతో మద్యం వ్యాపారులు టెండర్ల వైపు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై స్టే ఇవ్వడంతో ఎన్నికలు ప్రక్రియ నిలిచిపోయింది. డిసెంబర్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తుండడంతో మద్యం దుకాణాలు దక్కించుకుంటే లాభదాయకంగా ఉంటుందని వ్యాపారులు ఆలోచనలు చేస్తూ సిండికేట్‌గా ముందుకెళ్లే విధంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైన వారు మద్యం టెండర్లు, ఎన్నికల ఖర్చు దృష్టిలో పెట్టుకొని మద్యం టెండర్లకు దూరంగా ఉన్నవారు తిరిగి టెండర్లలో అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఆసక్తి చెబుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 48 మద్యం దుకాణాలకు టెండర్ల ప్రక్రియ ప్రారంభమై 16 రోజులు గడిచిపోయింది. ఇప్పటివరకు వ్యాపారం బాగా ఉండే దుకాణాలకు మాత్రమే టెండర్లు వేశారు. టెండర్ల గడువు ఈనెల 18 తేదీతో ముగిసిపోతుంది. 23న డ్రా పద్ధతిలో దుకాణాల కేటాయింపు జరుగుతుంది.

## కరీంనగర్ కమీషనరేట్‌లో పోలీసుల నాఖాబందీ

### ఔటర్ కార్డన్,08 చోట్ల ఇన్నర్ కార్డన్ ఏర్పాటు

కరీంనగర్ క్రైం,అక్టోబర్ 12,ప్రజాజ్యోతి:
కరీంనగర్ కమీషనరేట్ లో శనివారం రాత్రి పోలీసులు నాఖాబందీ నిర్వహించారు,ఈ సందర్భంగా టౌన్ ఏసిపి వెంకటస్వామి మాట్లాడుతూ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,రోడ్డు భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో నాఖాబందీ నిర్వహించినట్లు తెలిపారు,

మిగతా 4లో...



# జగిత్యాల జిల్లా పి ఆర్ టి యూ టి ఎస్ కౌన్సిల్ సభ్యుల సర్వ సభ్య సమావేశం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**-సిపిఎస్ రద్దు కొరకు కృషి చేస్తా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల టౌన్, అక్టోబర్12, ప్రజాజ్యోతిః**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎల్ జీ గార్డెన్స్ లో పిఆర్టియూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు 2925 అక్టోబర్12 ఆదివారం రోజున స్థానిక ఎల్జి గార్డెన్ జగిత్యాలలో పి ఆర్ టి యు టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు కొరకు కృషి చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు అలాగే ఉపాధ్యాయ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు కృషి చేస్తానని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని వారన్నారు ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీము వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతుందని వారు అన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ టెట్ పై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తుందని అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ నెలవారీగా 700 కోట్లు ఆర్థిక శాఖ విడుదల చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారన్నారు కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలికి పోటీ చేసిన అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఇటీవల పదోన్నతి పొందిన 153 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

# రాజరాజేశ్వర స్వామి దర్శనాన్ని

**ప్రజలకు దూరంగా చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం భాజపా ప్రధాన కార్యదర్శి గోపిక్రిష్ణ**

**ముస్తాబాద్: అక్టోబర్ 12( ప్రజా జ్యోతి ):** భారతీయ జనతాపార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, అధ్యక్షతన ఆదివారం రోజున. వేములవాడ రాజన్న గుడి పునర్ణిర్మానము లో భాగంగా రాజన్న గుడి మూసివేసి బిమేశ్వరా ఆలయానికి మల్లింపు చేశారు, రాజన్న మొక్కులు రాజన్నకే చెల్లించాలి గాని భీమన్నకు ఎలా చెల్లిస్తారు? రాజరాజేశ్వర స్వామి దర్శనాన్ని ప్రజలకు దూరం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ



రాజన్న దర్శనాలు బందు చేస్తే హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి, అలాగే ఆగమనశాస్త్ర ప్రకారం హిందూదేవాలయంలలో గోరిలు ఉండటం కూడా అపవిత్రం. అందుకే వేములవాడ దేవస్థానం లోపల ఉన్న.దర్గాని వెంటనే తొలగించి,హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడాలని లేని పక్షంలో హిందువులందరితో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక కాంగ్రెస్ నాయకులని హేచ్చరించడం జరిగింది.

# తెలంగాణ ప్రభుత్వ పాలాభిషేకానికి తరలిరండి

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**
సిరిసిల్ల పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించబడును కావున పట్టణ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పట్టణ కాంగ్రెస్ అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యవర్గాలు, పట్టణ కాంగ్రెస్ వార్డు అధ్యక్ష కార్యవర్గాలు, పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యవర్గం, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గం, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్స్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొని

ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని చొప్పదండి ప్రకాష్ కోరారు.

# వెంకటాద్రి హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 12( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని మాత శిశు సంక్షేమ హాస్పిటల్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటాద్రి హాస్పిటల్ ను ఆదివారంమాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ తో



కలిసి హాస్పిటల్ ను ప్రారంభించారు. ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ఆస్పత్రి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాన్ని అందించి శాలువతో సత్కరించారు. అనంతరం ఆసుపత్రిలో ప్రత్యేక పూజలు చేసిన తర్వాత రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో ఉన్న వసతులను , వైద్య సేవల గురించి డాక్టర్ల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు సోదరుడు ప్రముఖ వ్యాపారవేత్త గంగుల సుధాకర్ నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఆస్పత్రి యజమాన్యం, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12( ప్రజా జ్యోతి):**
సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు వెంంకంపేటకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిచ్చుల సత్తవ్వ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి ఆదివారం నాడు వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం వస్తాను అందజేశారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య,కోడూరి మల్లేశం, గోక లక్ష్మిరాజం, చిచ్చుల శ్రీనివాస్, జగిత్యాల దేవయ్య, కుటుంబ సభ్యులు చిచ్చుల రాజు పాల్గొన్నారు.

# నిఘ కేమరాల పై ప్రజలకు అవగాహన

**సీసీ కెమెరాలు వినియోగించినప్పుడు కెమెరా ఫుటేజ్ ద్వారా నేరలను ఈజీగా చేదించవచ్చు**

**ఎస్సై ఎన్. రవికుమార్**




**ముత్తారం అక్టోబర్ ,12 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద ఆదివారం సాయంత్రం ఎస్సై ఎన్ .రవికుమార్ ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నేరాలు జరిగిన వెంటనే నిగా కెమెరాలతో సిసి పుటేజీల ద్వారా నిందితులను అతి తొందరగా పట్టుకునే ఆస్కారం ఉంటుంది కనుక వ్యాపారులు వారి అవసరాలకు మరియు నేరాలు జరిగినప్పుడు గుర్తింపుకై సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. అత్యవసరంగా పోలీసులను సంప్రదించేలి అంటే 100 కు డైల్ చేయాలన్నారు వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడపరాదు హెల్మెట్ తో డ్రైవింగ్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 కి డయల్ చేసి సహాయం పొందాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కానిస్టేబుల్ అశోక్, సుమంత్ రెడ్డి హెూంగార్డు రాజు, గోపాల్ పాల్గొన్నారు.

# ఐ ఎం ఏ అధ్యక్షురాలిగా డా. అకుల శైలజ ఎన్నిక

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 12( ప్రజాజ్యోతి):**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలిగా డా. అకుల శైలజ ఎన్నికయ్యారు.డా. శైలజ మహిళల ఆరోగ్యం, ప్రసూతి వైద్యం, సమాజ సేవ పట్ల చూపిన అంకితభావంతో కరీంనగర్ వైద్య వర్గంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ఆమె నాయకత్వం కరీంనగర్ వైద్య సంఘానికి కొత్త ఉత్సాహాన్ని, ఐక్యతను అభివృద్ధిని అందిస్తుంది.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ డా. అకుల శైలజకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో, వైద్య సేవల అభివృద్ధిలో ఆమె చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.



# ఖని లో ఆర్ ఎస్ ఎస్ కవాతు



**గోదావరిఖని , అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** గోదావరిఖనిలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం (ఆర్ ఎస్ ఎస్) కవాతు (పథసంచలనచ) నిర్వహించింది.ఆదివారం సాయంత్రం స్థానిక ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ప్రారంభమైన ఈ కవాతు స్థానిక గాంధీనగర్,ప్రధాన చౌరస్తా రీగల్ షూ మార్ట్ నుంచి లక్ష్మీ నగర్ వీధుల మీదుగా స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వరకు సాగింది. ఆర్ఎస్ఎస్ కవాతుకు అక్కడక్కడ మహిళలు,హారతులు ఇచ్చారు.పుష్పాలు జల్లి స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సమారోప్ కార్యక్రమానికి కరీంనగర్ విభాగ్ సద్భావన ప్రముఖ్ కొండేటి బాలరాజు,విభాగ్ సహ కార్యవాహ కొంపల్లి రాజన్న హాజరై మార్గదర్శనం చేశారు.హిందూ సమాజం ఐక్యత కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తీసుకున్న వ్యక్తి నిర్మాణంలో భాగంగా దేశం నిర్మాణం,భారతదేశ పూర్వ వైభవస్థితికి రావాలని హిందూ సమాజం జాగృత పరచడం,వ్యక్తి నిర్మాణం కోసం రోజు ఒక గంట శాఖలో ఉండడం,సమాజంలో మార్పు తీసుకురావడం కోసం పంచ పరివర్తన పేరుతో పర్యావరణం,కుటుంబ ప్రబోధం తీసుకొని సమాజంలో అఖండత వైపు పరిపూర్ణ హిందూ సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు.1925లో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 2025 విజయదశమికి 100 ఏళ్ల పూర్తి చేసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యవాహ పైడిపల్లి రామ్మూర్తి,సహ కార్యవాహ మంథెన శ్రీనివాస్,వ్యవస్థా ప్రముఖ్ మధుకర్,నగర కార్యకారిని పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

**సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి..**

. **ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తిమ్మాపూర్ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తిమ్మాపూర్, గొల్లపల్లి, గుండారం కేంద్రాలను ప్రారంభించిన సంఘ వైస్ చైర్మన కృష్ణమూర్తి, చైర్మన్ సబేరా బేగం గార్ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర గ్రేడ్ కు 2389/-, గ్రేడ్ - %దీ% 2369/- పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు:పెంజర్ల నారాయణ ,అందే గంగవ్వ, అందే గంగవ్వ, గుర్రాల సత్తిరెడ్డి, మన వేణి లక్ష్మణ్, గుగులోత్ నరహరి %రావీజ% వైస్ చైర్మన్ గుండాడి రాం రెడ్డి, నాయకులు: షేక్ గౌస్, దొమ్మాటి నరసయ్య, చేపూరి రాజేశం , తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ పడగల రవీందర్, మెండె శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ సూడిది రాజేందర్ , సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మట నరసయ్య మాజీ సర్పంచ్ కదిరి శ్రీనివాస్ జజ్జరి దేవేందర్ గోగూరి శ్రీనివాసరెడ్డి జబ్బార్ గుడ్ల శ్రీనివాస్ సంఘ సెక్రటరీ కొండ శశివర్ధన్ గౌడ్ సెంటర్ ఇన్చార్జులు , రైతులు తదితరులు పాల్గొన్నారు




# కరీంనగర్ కమీషనరేట్ లో పోలీసుల నాఖాబందీ

**ఔటర్ కార్డన్,08 చోట్ల ఇన్నర్ కార్డన్ ఏర్పాటు**



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 12,ప్రజాజ్యోతి:** కరీంనగర్ కమీషనరేట్ లో శనివారం రాత్రి పోలీసులు నాఖాబందీ నిర్వహించారు,ఈ సందర్భంగా టౌన్ ఏసిపి వెంకటస్వామి మాట్లాడుతూ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,రోడ్డు భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో నాఖాబందీ నిర్వహించినట్లు తెలిపారు,భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా 06 చోట్ల 'ఔటర్ కార్డన్' 08 చోట్ల 'ఇన్నర్ కార్డన్' ఏర్పాటు చేసి వాహనాలను, అనుమానాస్పద వ్యక్తులను, ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు,డ్రగ్స్ ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన డ్రగ్ డిటెక్టివ్ డాగ్ 'లియో' ను డాగ్ హ్యాండ్లర్ శంకర్ తో పాటు అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాలను తనిఖీ చేశామన్నారు,సరైన ధృవ పత్రాలు (రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ మొదలైనవి లేని వాహనాలను సీజ్ చేశామన్నారు,ప్రజల భద్రతకు శాంతి భద్రతలకు కమీషనరేట్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఇటువంటి స్పెషల్ డ్రైవ్‌లుభవిష్యత్తులో కూడా కొనసాగుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోల్లు చెపట్టాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్**



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 12( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో వరి చెలు కోసి ధాన్యాన్ని ఆరబెట్టి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడంతో రైతంగం ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే అకాల వర్షాలతో పంటలు దెబ్బతినగా, చేతికొచ్చిన పంటను అమ్ముకునే పరిస్థితి లేకపోవడంతో జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మార్కెట్లలలో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా అకాల వర్షాలు వస్తుండడంతో ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత సీజన్లో కూడా ధాన్యం కొనుగోలు వెను వెంటనే చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతులు ఆధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. అందుకనే ప్రభుత్వం గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తక్షణమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రబీ సీజన్లో రైతులకు చెల్లించాల్సిన సన్న వడ్ల బోనస్ వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండ చూడాలని, కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు వివిధ రకాల కారణాలు చూపి కోత విధించకుండ చూడాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇస్తూ క్వింటాలు ధాన్యాన్ని ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడమే కాకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని, గన్ని సంచులు,దారం, పట్టాలు, తాగునీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఉత్సాహంగా కరీంనగర్ మారథాన్

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)** :కరీంనగర్ సైక్లిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన హాఫ్ మారథాన్ ఉత్సాహంగా సాగింది. 3, 5, 10, 21 కిలోమీటర్ల పరుగులో పెద్ద ఎత్తున విద్యార్థులు మొదలుకొని వృద్ధుల వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి సైతం ఔత్సాహికులు ఈ మారథాన్ కు హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష 10, 21 కిలోమీటర్ల పరుగును ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఓ.ఎస్.డి వేముల శ్రీనివాసులు 3, 5 కిలోమీటర్ల మారథాన్ రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రన్నింగ్ చేస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతామనిప్రతి ఒక్కరూ కనీసం నిత్యం 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. నగరవాసులకు ఫిట్ నెస్ పై అవగాహన కల్పించేందుకు మారథాన్ కార్యక్రమాన్ని 3కె, 5కె, 10కె, 21కె విడతలుగా నిర్వహించినట్లు కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఐవీ స్కూల్ విద్యాసంస్థల అధినేత పసుల మహేష్ పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా కరీంనగర్ లో నిర్వహిస్తున్న మారథాన్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారథాన్ పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు వుడుతల పద్మావతి, డి.వై.ఎస్.ఓ శ్రీనివాస్ గౌడ్, విద్యార్థులు, మహిళలు యువకులు, వయోవృద్ధులు, ఎన్సిసి, పోలీస్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి



**గోదావరిఖని , అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** సింగరేణి ఎస్సీ ఎస్టీ అధికారులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ఆరెపెల్లీ రాంచందర్ శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో సి ఎం డి నీ ఎన్ బలరాం ను కలిసి వినతి పత్రం అందజేశారు.సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఇంటర్నల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన ప్రమోషన్లలో రిలైజేషన్ ఇవ్వాలని,ఇతర ఏరియాలకు బదిలీపై వెళ్లిన లైజన్ ఆఫీసర్ల స్థానంలో నూతన లైజన్ ఆఫీసర్లను ఏర్పాటు చేయాలని,మెడికల్ బోర్డు కూడా త్వరలో ఏర్పాటు చేయాలని,ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను స్పెషల్ డ్రైవ్ ద్వారా భర్తీ చేయాలని,ఎస్సీ ఎస్టీ ఆఫీసర్ల ఎస్సీ ఎస్టీ కార్మికుల సమస్యలను కూడా త్వరగా పరిష్కారం చేయాలని వినతి పత్రంలో కోరారు.సమస్యలపై సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల,ఆఫీసర్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

# సింగరేణి కార్మికులు,మాజీ కార్మికుల ఔదార్యం

## మాజీ కార్మికుని కూతురు వివాహానికి రూ.65,500 ఆర్థిక సాయం



**గోదావరిఖని , అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** ఇటీవలే మృతి చెందిన సింగరేణి మాజీ కార్మికుడు జహీద్ కుమార్తె వివాహానికి సింగరేణి కార్మికులు,మాజీ కార్మికులు ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.ఓసీపీ-1 డ్రాగ్ లైన్ ఉద్యోగులు,మాజీ ఉద్యోగులు విరాళాలు ద్వారా రూ. 65,500ను సమకూర్చారు.ఈ మొత్తాన్ని మాజీ డీజీఎం కొత్త కిషన్,ఆపరేటర్ చంద్రపాల్ ఆదివారం గోదావరిఖని అశోక్ నగర్ లోని జహీద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి పనిచేసిన సహచరుడి కుటుంబం పట్ల బాధ్యతగా భావించి,సమిష్టిగా ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.సహకరించిన డ్రాగ్ లైన్ ఉద్యోగులకు వారు కృతజ్ఞతలు తెలుపారు.ఈ కార్యక్రమంలో డ్రాగ్ లైన్ మాజీ ఆపరేటర్ రామ్మోహన్,జహీద్ కుటుంబ సభ్యులు ఇజాజ్ అమేనా,ఖయ్యుమ్,జెబా తబస్సుమ్ పాల్గొన్నారు.

# వేములవాడ నుంచి శబరిమలై కు మహాపాదయాత్ర



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ):** వేములవాడ భీమేశ్వర ఆలయం నుంచి ఆదివారం శబరిమల కు మహాపాదయాత్రను రాజు గురుస్వామి జెండా ఊపి ప్రారంభించారు .ఈ పాదయాత్రలో గుండం సాయి స్వామి ,పుత్తూరు వెంకటేశ్వర స్వామి, నరాల రంజిత్ స్వామి, వీరు సిద్దిపేట హైదరాబాద్ ,కర్నూల్ ,అనంతపూర్ ,బెంగళూర్, సేలం మీదుగా శబరిమలైకు మహాపాదయాత్రను 48 రోజులపాటు పాదయాత్ర కొనసాగుతుందని గురుస్వామి తెలిపారు. ఈ పాదయాత్రలో రాజు ,గుండా భూమయ్య ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్న దర్శనాలు బంద్ చేస్తే సహించేది లేదు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12( ప్రజా జ్యోతి ):** వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధిలో భాగంగా నిన్న ఈవో ప్రకటించిన ప్రకటనలో రాజన్న ఆలయ అని మూసివేస్తామని చెప్పారని భాజపా జిల్లా అధ్యక్షుడు గోపి తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం గోపి మీడియాతో మాట్లాడుతూ రాజన్న కోడె మొక్కులు రాజన్న కాకుండా భీమన్నకు చెల్లిస్తారా ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు రాజన్న అందుబాటులో లేనప్పుడు కూడా భీమన్నకు దర్శనం చేసుకునే ఆచారం లేదన్నారు కానిపాక వినాయకుని 100 కోట్ల తో అభివృద్ధి చేస్తూ ఉంటే ఏక్కడ కూడా పూజలు ఆపలేదని నిరంతరంగా పూజలు కొనసాగుతూ ఉన్నాయని కానీ ఇక్కడ ఏ విధంగా బంద్ చేస్తారని అన్నారు మేము ఎంత చెప్పినా ఈవో, అధికారులు, కాంగ్రెస్ నాయకులు వినడం లేదన్నారు అన్నారు రాజన్న దర్శన బంద్ చేస్తే సహించలేదు అని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదం లో దుమాల వాసి గాయాలు

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 12( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్థానిక బైపాస్ రోడ్ లో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తాటిపల్లి రాజనర్సుకు గుర్తుతెలియని కారు ఢీకొట్టడం తో గాయాలు అయ్యాయి అతనిని అంబులెన్స్ ద్వారా స్థానికులు ఆసుపత్రిలో చేర్చారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## గడపగడపకు కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ

**బి ఆర్ ఎస్ నాయకులు ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి, హరిదాస్ నగర్ అల్మాస్పూర్ లో ఆదివారం రోజు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చెప్పి మోసం చేసి బాకీ పడిన గ్యారెంటీ కార్డుతో ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. పూర్తి వివరాలను ప్రతి ఓటరుకు, ప్రతి ఇంటిలో అవగాహన కల్పిస్తూ బాకీ కార్డును పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు ,తిమ్మాపూర్ సింగిల్ విండో డైరెక్టర్ పింజర్ల నారాయణ యాదవ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు అంద సురేష్, కోర్రె అనిల్ కుమార్ దేవా రెడ్డి పాల్గొన్నారు.



## సిరిసిల్లలో ఘనంగా ఆర్ఎస్ఎస్ పథ సంచలన్

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణంలో ఆర్ఎస్ఎస్ శ్రేణులు ఆదివారం ఉదయం 10 గంటలకు బతుకమ్మ ఘాట్ వద్ద సమావేశమై ఆర్ఎస్ఎస్ పథ సంచలన కార్యక్రమం నిర్వహించారు బతుకమ్మ ఘాట్ సమీపంలో సమావేశమై అక్కడి నుండి ర్యాలీ గా బయలు దేరారు చేశారు ప్రజలు అభిమానులు కార్యకర్తలు ఇరువైపులా పూలు చల్లుతూ ఉంటే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఘనంగా కవాతు నిర్వహించారు పెద్ద ఎత్తున ఆర్ఎస్ఎస్ అభిమానులు ఏబీవీపీ కార్యకర్తలు హిందూ ప్రజలు పాల్గొన్నారు శాంతినగర్లో మహిళలు పెద్ద ఎత్తున స్వాగత హారతులు పలుకుతూ స్వాగతం పలికారు.



## రాజన్న దర్శనాలు బంద్ చేస్తే సహించేది లేదు

### భాజపాజిల్లాఅధ్యక్షుడరెడ్డబోయినగోపి




**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12( ప్రజా జ్యోతి ):**
వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధిలో భాగంగా నిన్న ఈవో ప్రకటించిన ప్రకటనలో రాజన్న ఆలయ అని మూసివేస్తామని చెప్పారని భాజపా జిల్లా అధ్యక్షుడు గోపి తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం గోపి మీడియాతో మాట్లాడుతూ రాజన్న కోడె మొక్కులు రాజన్న కాకుండా భీమన్నకు చెల్లిస్తారా ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు రాజన్న అందుబాటులో లేనప్పుడు కూడా భీమన్నకు దర్శనం చేసుకునే ఆచారం లేదన్నారు కానిపాక వినాయకుని 100 కోట్ల తో అభివృద్ధి చేస్తూ ఉంటే ఏక్కడ కూడా పూజలు ఆపలేదని నిరంతరంగా పూజలు కొనసాగుతూ ఉన్నాయని కానీ ఇక్కడ ఏ విధంగా బంద్ చేస్తారని అన్నారు మేము ఎంత చెప్పినా ఈవో, అధికారులు, కాంగ్రెస్ నాయకులు వినడం లేదన్నారు అన్నారు రాజన్న దర్శన బంద్ చేస్తే సహించలేదు అని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 12ః**
కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఆశన్న పల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆదివారం రోజున పరిశీలించారు ఈయన వెంట పెగడపల్లి మాజీ సర్పంచ్ సుజాత రమేష్ గాజుల మోహన్ తదితరులు ఉన్నారు.

## మేదర్ల సంఘటితానికి కృషి



**చొప్పదండి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**
మేదర్ల సంఘటితానికి కృషి చేస్తానని, వారి సంక్షేమం కోసం పాటుపడతానని చొప్పదండి మండల మేదర సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన పిల్లి సురేందర్ అన్నారు. మండల మేదర సంఘం కార్యవర్గ ఎన్నికలు ఆదివారం సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లచ్చయ్య, ఉపాధ్యక్షుడు రాజనర్సు, జిల్లా అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చొప్పదండి పట్టణ అధ్యక్షునిగా మొలుమూరు అశోక్ ను ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షునిగా మధిర లచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా బొమ్మిడి శ్రీనివాస్, కోశాధికారిగా బొమ్మిడి తిరుపతి, ప్రచార కార్యదర్శిగా కనికరపు శంకరయ్య ఎంపికయ్యారు.

## సహకార సంఘం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ముస్తాబాద్: అక్టోబర్ 12( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సహకార సంఘ పరిధిలోని ముస్తాబాద్ మొరాయిపల్లె, చిప్పలపల్లి గ్రామంలో. ఆదివారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం అధ్యక్షులు శ్రీ అన్నం రాజేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి. నర్సింలు.ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆదివారం ప్రారంభించారు, ప్రతి రైతు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం కొనుగోలు చేయాలని గిట్టిబాటి ధర పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి, సెస్ డైరెక్ట్ అంజిరెడ్డి, సహకరా సంఘ డైరెక్టర్లు పేంజర్ల బల్లెలు,ఆరుట్ల భాగ్యమ్మా,మిడిదొడ్డి దేవేందర్ ,కొండం వేణుగోపాల్ రెడ్డి, గాడిచెర్ల రామచంద్రం, ఏఎంసి డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయం బంద్ అవాస్తవం

**-స్వామివారికి యధావిధిగా నిత్య పూజలు -భీమన్న ఆలయంలో భక్తులకు దర్శన సౌకర్యాలు**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి):**
వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా గెస్ట్ హౌస్ లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూదక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో అభివృద్ధి విస్తరణపనులు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు.వేములవాడ రాజన్న అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, 150 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం చేసుకున్నామన్నారు.శృంగేరి పీఠాదిపతులు,శాస్త్ర ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత ప్రాచీనమైన భీమేశ్వర ఆలయంలో ప్రత్యామ్నాయంగా ఆర్జిత సేవలు ఏర్పాటు చేశామన్నారు.భీమేశ్వర ఆలయంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 3 కోట్ల 40 లక్షలతో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసామన్నారు.పట్టణ ప్రజలు,ఇతర ప్రముఖులు, ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు సూచనలు సలహాలు కూడా ఇది వరకు తీసుకున్నాం అని, ఇవ్వాళ సూచించిన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు.రాజన్న ఆలయంలో సుమారు 64 నుండి 70 పిల్లర్లతో మండపాల నిర్మాణం చేసే క్రమంలో పెద్ద పెద్ద మిషన్స్ ద్వారా వేయాల్సి ఉంటుందన్నారు.ఆ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశారమని, భక్తుల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.రాజన్న ఆలయ అభివృద్ధి ఒక్కడి ఏజెండా కాదు ఇది రాజన్న భక్తుల ఎజెండా అన్నారు.100 సంవత్సరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు వసతులుకల్పించడానికిఆలయాన్నిఅభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇల్లు నిర్మాణం జరిగేటప్పుడు ఇంట్లోనే ఉంటామా అలోచన చేయాలన్నారు. భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తామని, పనులు జరిగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశాము, భక్తులు గమనించాలన్నారు.రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవం అని, స్వామి వారికి జరిగే నిత్య పూజలు ఏకాంతగా జరుగుతాయన్నారు.ఆలయంలో పనులు జరిగే క్రమంలో మాత్రం భక్తుల సేఫ్టీ కోసం మాత్రం అల్టేనెట్ గా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు.

## మెడికవర్, సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన




**సుల్తానాబాద్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)ః** సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్వారిచేసిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనీష్ పబ్బ మాట్లాడుతూ, ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడటం ఎలా అని చేసి చూపించి, శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే గుండెపోటు నివారణ, ముం దు జాగ్రత్తలు, ఆహార అల వాట్లు తదితర అంశాలపై అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజలింగం, సభ్యులు చొప్పరి సుమన్,కామని శ్రీకాంత్, ఎలిగేటి రమేష్, ఎలగందుల మల్లేశం, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, ఉల్లంగుల శ్రీనివాస్, కొమురవెల్లి భాస్కర్, కందుకూరి ప్రకాశ్, రాజేంద్రప్రసాద్, జాన్వీ శ్రీనివాస్, నిట్టూరి శ్రీనివాస్,ఎల్లయ్య,దూడలింగమూర్తి,సిరిపురరమేష్,రామచంద్రం, కొమురయ్య, వెంకటేశం, విజయ్, ప్రశాంత్, సుధాకర్, పరుశు రాం, అమీర్ శెట్టి తిరుపతి, రమణ,రామకృష్ణ, రాజు, రాకేష్, సంతోష్ , శ్రీనివాస్,వెంకటేష్ వాకర్ సభ్యులు, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

**.సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 12( ప్రజా జ్యోతి)ః**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం ఉదయం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు .వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పేరట స్వామివారి దర్శనాలను నిలుపుదల చేశారంటూ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమాలను చేశారు .హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నుతున్నా బిజెపి నాయకులు మండిపడ్డారు. ఆలయంలోని దర్గా తొలగించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వేములవాడ గుడిలోని గర్భగుడిలోకిభక్తుల స్వామివారి దర్శనం కల్పించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 12 :** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవాన్ని ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు హ్యూమన్ రైట్స్ జిల్ల అధ్యక్షుడు కల్లేపల్లి సాగర్ పాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా జనరల్ సెక్రెటరీ జిలకర రాకేష్ సెక్రటరీ, సిరికొండ నిశాంత్ జిల్లా సెక్రెటరీ,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ తెగుట్ల విష్ణువర్ధన్ ఎస్సీ పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి తాండ్ర అనిల్ జిలకర శ్రీకాంత్ మాతంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చెరువులకు, కుంటలకు ఫెన్సింగ్ వేసి కాపాడాలి



**చొప్పదండి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో ఆదివారం మత్స్యకారుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు గంగధార కనకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలో సొసైటీ పరిధిలోని 140 ఎకరాలు ఉన్న కుడి చెరువును అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. మత్స్యకారుల ఉపాధికి తీవ్ర నష్టం కలుగజేస్తున్నారని, మండల రెవెన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఆణ్యాక్రాంతమైతున్న చెరువులు, కుంటలకు ఫెన్సింగ్ చేసి కాపాడాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు వృత్తి రక్షణ, ఉపాధి భద్రత కల్పించాలని కోరారు. తెలంగాణలో భూములకు విపరీతమైన ధరలు రావడంతో ప్రతి ఒక్కరూ చెరువులు, కుంటల భూములు కబ్జాలు చేస్తున్నారని అన్నారు. దీంతో మత్స్యకారుల జీవనోపాధి, పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,ఆర్డిఓ జోక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి అన్యాక్రాంతమవుతున్న చెరువులు, కుంటలకు ఫెన్సింగ్ వేసి మత్స్యకారులకు వృత్తి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కరీంనగర్లో నవంబర్ 25, 26, 27 తేదీల్లో నిర్వహించే 4వ రాష్ట్ర మత్స్యకారుల మహాసభ బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు నూనె శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జునగరి గణేష్ ,స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఘన వేణి లచ్చయ్య, యువజన సంఘం అధ్యక్షుడు పిట్టల సంపత్, చీకట్ల వీరేశం, పిట్టల అంజయ్య, పిట్టల నరసయ్య, మంద అంజయ్య, చీకట్ల అంజయ్య, బీనవేని కుమార్, దారవేణి మల్లేశం, భీనవేని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షకులు స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు

**దేశ సంస్కృతి సంప్రదాయాలకు కేంద్ర బిందువు ఆర్ఎస్ఎస్**

**మంథనిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు**

**విభాగ సహ వ్యవస్థాపక ప్రముఖ్ మురళీధర్**




**మంథని, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు దేశ రక్షణ పట్ల, సంస్కృతి సాంప్రదాయాలకు కేంద్ర బిందువుగా అచంచల దీక్షతో ముందుకు వెలుతున్నారని ఆర్ఎస్ఎస్ ఆరు జిల్లాల సహాయ వ్యవస్థాపక ప్రముఖ్ దావులూరి మురళి అన్నారు. ఆదివారం మంథని గాంధీ చౌక్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దేశమంటే మనుషులే కాదు దేశమంటే మట్టి అని సంఘ్ భావిస్తుందని ఆయన పేర్కొన్నారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆర్ఎస్ఎస్ సంస్థ దినదినం అభిప్రాయంతో దేశంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా పూర్తిగా విస్తరించిందని ఆయన గుర్తు చేశారు. 1962 లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చూపిన ధైర్యసహాసాలను గుర్తించిన అప్పటి ప్రధానమంత్రి దేశ సైనికులతో పాటు పరేడ్లో పాల్గొనాలని చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే అప్పటి ప్రధానమంత్రి ఆర్ఎస్ఎస్ ఉన్నంతకాలం దేశం సుభిక్షంగా ఉంటుందని కొనియాడారన్నారు. ఏ సంస్థలో అయినా పదవుల పంచాయతీ ఉంటుందని ఆర్ఎస్ఎస్ లో మాత్రం క్రమశిక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తి దోషాలు వ్యవస్థకు అంటని ఒక మహెూన్నత విధానం ఆర్ఎస్ఎస్ విధానమని ఆయన తెలిపారు. అనంతరం మంథని ఖండ కార్యవాహ గర్రెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ విధివిధానాల పట్ల యువత ఎంతో ఆకర్షితులవుతున్నారని క్రమశిక్షణ కలిగిన ఆర్ఎస్ఎస్ మనిషి జీవన విధానానికి బాటలు వేస్తుందన్నారు. సేవా ప్రముఖ మారుపాక నాగన్న మాట్లాడుతూ చిన్నతనం నుండి ఆర్ఎస్ఎస్ భావాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని ఆర్ఎస్ఎస్ లో కొనసాగుతుండడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధిక్ ప్రముఖ్ లక్కిరెడ్డి అన్వేష్, ధర్మ జాగరణ సేవా ప్రముఖులు మారుపాక నాగన్న కనుకుంట్ల స్వామి, ఖండ ప్రచార ప్రముఖ్ రేవెల్లి రుత్విక్, గుంజపడుగు ఉప మండల ప్రముఖ్ మాధవరావు మహేష్, స్వయం సేవకులు విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు తూర్పాటి రాము మేడగోని రాజమౌళి గౌడ్, రావుల సతీష్, బిబ్బిరి విశాల్, దువ్వ తిరుపతయ్య, లింగం శంకర్, పెద్దపల్లి వ్యవస్థాపకులు మాడిశెట్టి సుదర్శన్, సురేందర్, కొండపాక సత్య ప్రకాష్ లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



**వేములవాడ, అక్టోబర్ 12, (ప్రజాజ్యోతి):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి బీఆర్ఎస్ పార్టీ 2వ వార్డు అధ్యకులు గుడిసె అనిల్ కుమార్ మామ స్వర్గీయ దాసరి బాబు(ఎన్నారై) జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణ మండపంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, నాయకులు గుడిసె దేవరాజు, క్రాంతి, మహేందర్, ప్రవీణ్, రాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అలయ్ బలయ్ ఆత్మీయ సమ్మేళనం



**ముస్తాబాద్: అక్టోబర్ 12( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలయ్ బలయ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం రోజున నిర్వహించారు,బీసీలలో ఐక్యమత్యం పెంపొందించడానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు,బీసీలు రాజకీయ రంగాల్లో విద్య వ్యాపార రంగాల్లో రాణించాలని తెలిపినారు,అనంతరం సీనియర్ బిసి నాయకులను శాలువతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఇడుగురాళ్ల సురేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల పరుశరాములు , బీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలమల లక్ష్మణ్ గౌడ్,జిల్లా మాజీ అధ్యక్షులు కొండ యాదగిరి గౌడ్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్, గజ్జల రాజు, బీసీటీఏ లక్ష్మీనారాయణ, బండారి మల్లేశం, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రావణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాకాల శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే సత్తయ్య గౌడ్, రామ్ గోపాల్, చెవుల మల్లేశం, కృష్ణ హరి, తుమ్మ రాజేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## పేదలకు ఇందిరమ్మ ఇల్లు కల నెరవేరింది

**చొప్పదండి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ 10వ వార్డు లోని గణేష్ నగర్ లో వెంగళ భారతి, లక్ష్మీనారాయణ దంపతుల ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంభోజి సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదవారికి ఇందిరమ్మ ఇళ్ల కల నెరవేరిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇచ్చి విడతల వారీగా డబ్బులు విడుదల చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నదని అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ లు అందుకున్న లబ్ధిదారులకు ఎలాంటి ఆటుపోట్లు జరగకుండా అధికారులు చూడాలని కోరారు.



## పథ సంచలన్ కు ఘనమైన స్వాగతం పలికిన మహిళలు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రీయ స్వయంసేవక్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ కు సిరిసిల్ల శాంతినగర్ లో పోకల భవాని ఆధ్వర్యంలో ఆదివారం మహిళా బృందం సాదర పూర్వక స్వాగత ఏర్పాట్లు చేశారు మంగళహారతులతో పూలవర్షంతో అంగరంగ వైభవంగా ఘనమైన స్వాగతం స్వయంసేవకులకు పలికారు ఇట్టి కార్యక్రమంలో పోకల భవాని వారి బృందం రౌతు పూజిత, కమటం మంజుల, సోమిశెట్టి సౌజన్య,కొలుకూరి భూలక్ష్మి, చౌడు బోయిన కౌసల్య లత నవీన, వనిత మల్లీశ్వరి,రేవతి,విజయ గూట్ల అనుష తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు,బురదతో సైనిక్ స్కూల్ దారి



**చొప్పదండి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** ప్పదండి మండలం కొలిమికుంట నుండి దాదాపు రెండు కిలోమీటర్ ల దూరం ఉన్న సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి దాదాపు పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు స్కూలుకు సంబంధించిన రహదారి గుంతల మయంతో ఉన్నా దాని బాగోగులు పట్టించుకునే వారే కరువయ్యారని కొలిమికుంట మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు అమరగాని రాజ్ కుమార్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులను చిన్నచూపు చూస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ఇంతవరకు కొలిమికుంట గ్రామాన్ని గాని, స్కూల్ ని గాని ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. సైనిక్ స్కూల్ రహదారి గుంతలు, బురదతో పాటు రాత్రి సమయంలో వీధి దీపాలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక మండల నాయకులు చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్తపెల్లి లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ



**గంభీరావుపేట్అక్టోబర్12(ప్రజాజ్యోతి):** గంభీరావుపేట్ మండల్ కొత్త పెల్లి గ్రామంలో ముదిరాజ్ గ్రామ శాఖ అధ్యక్షులు పెరిమెల్లి గోపయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు గంభీరావుపేట్ మండలం అధ్యక్షులు చాత్రబోయిన లక్ష్మణ్ ఉపాధ్యక్షులు మచ్చా ఆనందం క్యాషియర్ తోక దేవదాస్ కమిటీ సభ్యులు జజ్జరి రమేష్ చాత్రేయని బాలయ్య ముచ్చర్ల రాములు రాజు మధు జిల్లా ఉపాధ్యక్షులు శివాజీ దేవేందర్ కార్యదర్శి పెరిమిల్లి రమేష్ ముఖ్యఅతిథిగా ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వన్న లు వివిధ గ్రామాల అధ్యక్షులు గ్రామ సభ్యులు హాజరయ్యారు.

# అభివృద్ధి పేరుతో రాజన్న దర్శనం నిలిపివేయకండి భాజపా పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ):** వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనాలను నిలిపివేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మరియు ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు, సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు శ్రీ దుమాల శ్రీకాంత్ మాట్లాడుతుదక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి పేరుతో దర్శనాలను నిలిపివేయడం బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు, కానీ భక్తుల మనో భావాలను దెబ్బతీయడం అన్యాయ అని.రాజన్న అనేది బీదల దేవుడు ఆయన నిత్య దర్శనాలకు అడ్డంకులు లేకుండా అభివృద్ధి జరగాలి.హిందూ భక్తుల మనోభావాలను గౌరవించాలని లేని పక్షంలో ఆలయ తలుపులు బద్దలు కొట్టి అయినా స్వామివారి దర్శనాలు ప్రారంభం అయ్యేలా చేస్తాం



అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం మాజీ అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు వోరగొండ రాజు, పల్లికొండ నర్సయ్య మోర శ్రీహరి మెరుగు శ్రీనివాస్ రచ్చ రాహుల్ సిద్ది దేవరాజు కనకయ్య గాలి శ్రీనివాస్, దూరం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి పేట గ్రామం లో ఎక్సైజ్ ఎస్పై కి ఘన సన్మానం

**గంభీరావుపేట్అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** .గంభీరావుపేట్ మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మెతుకు రాములు కళావతి కుమారుడు మెతుకు సంతోష్ కుమార్ గ్రూప్2 ఎక్స్ ఎస్ ఐ గా సెలెక్ట్ అయ్యాడు ఇతను చిన్నప్పటినుండి గవర్నమెంట్ స్కూల్లో చదివి ఎస్సైగా సెలెక్ట్ అయ్యాడు మల్లారెడ్డి పేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో ముదిరాజ్ మండల సంఘం గంభీరావు పేట సంతోష్ కుమార్ ని శాలువా లాతో సన్మానం చేయడం చేశారు ఇట్టి కార్యక్రమ మండల అధ్యక్షులు చాత్రబోయిన లక్ష్మణ్ ఉపాధ్యక్షులు మచ్చ ఆనందం ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు క్యాషియర్ తోక దేవదాస్ సీనియర్ నాయకులు రంగు దేవయ్య జెజరి రమేష్ తదితరులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం మరి



ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వ హనుమాన్లు హాజరయ్యారు.

## ఆటో లో గర్భిణీ ప్రసవ విషయంలో సిబ్బంది పొరపాటు లేదు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి : డాక్టర్ మల్లికార్జునరావు**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** జనగాం జిల్లాలోని లింగాలఘనపూర్ గ్రామానికి చెందిన ఏద్నూరి కనకమహాలక్ష్మి భర్త ఉపేందర్ రావు, గర్భిణి ప్రసవ విషయంలో సిబ్బంది పొరపాటు ఏమీ లేదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. మల్లికార్జునరావు ఆదివారం తెలిపారు. ఇంతకు ముందు ఆమెకు రెండు గర్భస్రావాలు జరిగిన సందర్భంగా గర్భిణిని లింగాలఘనపూర్ సబ్ సెంటర్లో 08.05.2025 న సంబంధిత మహిళా ఆరోగ్య సహాయకురాలు (ఎంపిహెచ్‌ఏ- ఎఫ్) గర్భిణీగా నమోదు చేయడం జరిగిందని, గతంలో రెండు గర్భస్రావాల చరిత్ర ఉండుట వలన, సురక్షిత ప్రసవం కోసం సదరు గర్భిణీ మాతా శిశు కేంద్రం (ఎంసిహెచ్) జనగామ కి వెళ్ళాలనే ఉద్దేశంతో శనివారం (11న) ఉదయం ప్రసవ వేదనతో అక్కడికి వెళ్లారని, అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి, ప్రసవం కోసం ఎంసిహెచ్ సెంటరులో చేర్చారని, అవసరమైన దుస్తులు, ఇతర వస్తువులు ఇంటి వద్ద ఉండుట వలన వారు వాటిని తెచ్చుకోవడానికి తిరిగి ఇంటికి వెళ్లారని, అదే రోజు మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు తీవ్ర ప్రసవ వేదన ప్రారంభమవడంతో ఆమె భర్త 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారని తెలిపారు. లింగాలఘనపూర్ పీహెచ్సీ అంబులెన్స్ ఆ సమయంలో మరో రోగిని తరలించుటలో ఉండటంతో, దేవరుప్పుల పిహెచ్సి అంబులెన్స్ ఆ కేసుకు హాజరైందని, అంబులెన్స్ రావడంలో ఆలస్యం అవుతుందని వారు భావించి, వారు ఆటోలో జనగామ ఎంసిహెచ్ సెంటర్ వైపు బయలుదేరారు. నెల్లుట్ల రోడ్డుకు సమీపంలో ప్రసవ వేదన తీవ్రంగా పెరగడంతో, ఆశ వర్కర్ పరిస్థితిని గమనించి అక్కడే ప్రసవం నిర్వహించారని తెలిపారు. అదే సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరి నాభినాళం కట్టడం చేసి, తల్లి, శిశువును మాతా శిశు కేంద్రం (ఎంసిహెచ్ ) జనగాం కి తరలించారని తెలిపారు. శనివారం రోజున లింగాలఘనపూర్ పీహెచ్సీ లో వైద్యాధికారి డా. సలీమా అమీన్ రెహ్మాని, స్టాఫ్ నర్స్, ఇతర సిబ్బంది హాజరుగా ఉన్నారని తెలియజేశారు. అయితే గర్భిణి పీహెచ్సి లింగాలఘనపూర్ కి రాకుండా నేరుగా జనగాం సెంటర్ కు వెళ్ళినట్లు గమనించబడినట్లు తెలిపారు. ఇందులో సిబ్బంది పొరపాటు ఏమి లేదని, ఒకవేళ సదరు మహిళ పిహెచ్సి లింఘాల ఘనపూర్ వచ్చినట్లయితే అక్కడే ప్రసవం జరిగివుండేదని డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. మల్లికార్జునరావు తెలిపారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని 50 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత తెలిపారు. 01 ఎస్.టి. సామాజిక వర్గానికి కేటాయించగా, ఎస్సీ సామాజిక వర్గానికి 05, గౌడ సామాజిక వర్గానికి 13 కేటాయించగా, 31జనరల్ కేటగిరి క్రింద ఉన్నాయన్నారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా, నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా మద్యం దుకాణానికి తక్కువ దరఖాస్తులు వచ్చినచో ఆర్.సి. నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఎలాంటి సందేహాలు ఉన్నా డి.పి.ఈ.ఓ. జనగామను సంప్రదించాలని, సందేహాలను నివృత్తి చేసుకోగలరని తెలియజేశారు.